RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 342 సోమవారం 14 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన రేవంత్ రెడ్డి
- ఇతర మంత్రులు కూడా ఈ వేడుకలో పాల్గొన్న వైనం
- ప్రత్యేక పూజలు చేసిన సీఎం, మంత్రులు
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు
- మహిళా భక్తులు అన్నం, బెల్లం, పెరుగు, వేప ఆకులతో వండిన 'బోనం'ను అమ్మవారికి సమర్పించారు
- ప్రజలు 'రంగం' లేదా భవిష్యత్తు అంచనా, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు
- సుమారు 150 సంవత్సరాల క్రితం కలరా వ్యాధి తీవ్రంగా ప్రబలిన తర్వాత ఈ పండుగ మొదట జరుపుకున్నారని నమ్మకం
- 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి లష్కర్ బోనాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పలువురు కేబినెట్ సహచరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మంత్రి సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తాను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.మహిళా భక్తులు అన్నం, బెల్లం, పెరుగు, వేప ఆకులతో వండిన 'బోనం'ను అమ్మవారికి సమర్పించారు. ఆలయం, దాని చుట్టుపక్కల వీధులన్నీ పండుగ వాతావరణంతో నిండిపోయాయి. సంప్రదాయ వస్త్రధారణతో ఉన్న మహిళలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వేడుకలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. - మిగతా 2 లో

## నాపై హత్యాయత్నం చేసేందుకు కల్వకుంట్ల కవిత కుటుంబం తెగబడింది

- నాపై హత్యాయత్నం చేసేందుకు కల్వకుంట్ల కవిత కుటుంబం తెగబడింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తీన్మార్ మల్లన్న ఆఫీస్‌పై దాడి
- రెండ్రోజుల క్రితం ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు
- దాడి కారకుల సమాచారం సేకరిస్తున్న పోలీసులు
- ఆందోళనకారులను అడ్డుకునేందుకు మల్లన్న గన్‌మెన్ గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు



మేడ్చల్ జిల్లాలోని మేడిపల్లిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తీన్మార్ మల్లన్న ఆఫీస్‌పై దాడికి దిగారు. కవిత చేస్తున్న బీసీ ఉద్యమాన్ని మల్లన్న తప్పుబడుతూ వ్యాఖ్యలు చేశారని తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.మల్లన్న కార్యాలయంలోని ఫర్నీచర్, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ఆందోళనకారులను అడ్డుకునేందుకు మల్లన్న గన్‌మెన్ గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపాడు. దాడి సమయంలో తీన్మార్ - మిగతా 2 లో

## అశ్రునయనాల మధ్య కోట శ్రీనివాసరావుకు తుది వీడ్కోలు



- ప్రధాని మోదీ సంతాపం
- ముగిసిన కోట దహన సంస్కారాలు
- అంతిమ యాత్రలో సినీ ప్రముఖులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు
- ప్రధాని మోదీ సంతాపం

కోట శ్రీనివాసరావు పెద్ద మనవడు శ్రీనివాస్ తాతకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు

సినీ నటుడు కోట శ్రీనివాస రావు అంత్యక్రియలు పూర్తయ్యాయి. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర జరిగింది. కోట శ్రీనివాసరావుకు అశ్రునయనాలతో అభిమానులు తుది వీడ్కోలు పలికారు. - మిగతా 2 లో

## నిద్రతో 'సెల్'గాటం



కంటి నిండా కునుకు కోసం తిప్పలు

నేటి కాలంలో చాలా మంది పని ఒత్తిడి, గ్యాడ్జెట్ల వినియోగంతో నిద్రలేమితో బాధపడుతున్న వైనం

శారీరక, మానసిక సమస్యలకు దారి తీస్తోందంటున్న వైద్యులు

## ఇజ్రాయెల్ డ్రోన్ దాడి



డ్రోన్ దాడిలో ఆరుగురు చిన్నారులు దుర్మరణం

## బీహార్‌లో బంగ్లాదేశీయులకూ ఓటుహక్కు

ఓటర్ జాబితాలో నేపాల్, మయన్మార్ పౌరుల పేర్లు

ఎలక్షన్ కమిషన్ సవరణ సర్వేలో బయటపడుతున్న అక్రమాలు

అనర్హులను ఏరివేస్తామంటున్న ఈసీ అధికారులు

ఆగస్టు 1 నుంచి ఇలాంటి అనర్హుల పేర్లను ఓటర్ జాబితాలో నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు



అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధత కోసం బీహార్ లో ఎలక్షన్ కమిషన్ (ఈసీ) చేపట్టిన ఓటర్ జాబితా సవరణ సర్వేలో పలు షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. బీహార్ లో అక్రమంగా నివాసం ఉంటున్న పలువురు బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ పౌరులు కూడా ఓటు హక్కు పొందారని తేలింది. ఓటర్ - మిగతా 2 లో

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం



ఈసారి యూరప్ దేశాలే టార్గెట్!

యూరప్ దేశాలతో పాటు, మెక్సికోపైనా సుంకాలు

ఆగస్టు 1 నుంచి 30 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటన

ప్రతీకార సుంకాలు విధిస్తే మరింత ఎక్కువ సుంకాలు విధిస్తామని హెచ్చరిక

## కోట శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

లెజెండరీ యాక్టర్ కోట ఆదివారం తెల్లవారుజామున కన్నుమూత

జూబ్లీహిల్స్ లో కోట నివాసానికి వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు

కోట కుటుంబ సభ్యులకు పరామర్శ

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట

కోట భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు



తెలుగు చిత్ర పరిశ్రమ గర్వించదగ్గ నటుడు కోట శ్రీనివాసరావు భౌతిక కాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కోట శ్రీనివాసరావు నేటి ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు - మిగతా 2 లో

## సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు, మంత్రులతోపాటు ఉన్నతాధికారుల బృందం జులై 26 నుంచి 30వ తేదీ వరకూ సింగపూర్‌లో పర్యటన
- సింగపూర్‌లోని రాజకీయ, వ్యాపార వర్గాలతో ఈ బృందం సమావేశం కానుంది
- నగర ప్రణాళిక,సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతులు భవిష్యత్ సాంకేతికతను అంది పుచ్చుకోవడం తదితర అంశాలపై సింగపూర్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో చర్చ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయింది. దీంతో రాజధాని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. అదే సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలోని టీడీపీ ప్రభుత్వం కొలువు తీరింది.రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా రాష్ట్ర రాజధాని అమరావతితోపాటు వివిధ జిల్లాలు, తీర ప్రాంత

## 'ఓటరు జాబితా సమగ్ర సవరణ'కు ఈసీ సన్నాహాలు

- వచ్చే నెల నుంచే కసరత్తు మొదలయ్యే ఛాన్స్
- చివరిసారిగా 'సవరణ' చేసిన ఓటరు లిస్టులు అందుబాటులోకి
- దేశ రాజధాని ఢిల్లీలో 2008లో, ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఓటరు జాబితాల సవరణకు ప్రత్యేక డ్రైవ్‌లు
- బిహార్‌లో చివరిసారిగా 2003లో ఓటరు జాబితా సమగ్ర సవరణ
- జులై 28 తర్వాతే ఈసీ తుది నిర్ణయం
- విదేశీ పౌరుల పేర్ల తొలగింపే ఈసీ టార్గెట్
- బిహార్‌లోని సీమాంచల్‌పై ఫోకస్

ఆగస్టు నుంచి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితా సమగ్ర సవరణను చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సమాయత్తం అవుతోంది. ఇందుకోసం ఎక్కడికక్కడ ఎన్నికల యంత్రాంగాలను క్రియాశీలం చేస్తోంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఓటరు జాబితా సమగ్ర సవరణను మొదలుపెట్టేందుకు ఈసీ సన్నాహాలు చేస్తోంది. వివిధ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు (సీఈఓలు) ఆయా రాష్ట్రాల్లో చివరిసారిగా ఓటరు జాబితా సమగ్ర - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 14 - 07 - 2025

# ఎఫ్ టి పి సి మీడియా డైరెక్టర్‌గా చంద్రశేఖర్

## ముఖ్య అతిథిగా నోముల ప్రకాష్, బాలీవుడ్ ప్రముఖులు



**సికింద్రాబాద్, జూలై 13 (తెలంగాణ సేన):** సికింద్రాబాద్ సీతాఫల్మండికి చెందిన చంద్రశేఖర్ (మున్నూరు చందు)ను ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టిపిసి) తెలంగాణ రాష్ట్ర మీడియా డైరెక్టర్‌గా శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో నియమించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టిపిసి జాతీయ అధ్యక్షుడు చైతన్య జంగా, ప్రధాన కార్యదర్శి వర్మ, తెలంగాణ చైర్మన్ కిరణ్ బేజారి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ అండ్ చైర్మన్ నోముల ప్రకాష్ చేతుల మీదుగా చంద్రశేఖర్‌కు నియామక పత్రం అందజేయబడింది. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ నటి పూజా గంగూలీ, సినీ నటుడు శుభోదయం సుధాకర్, గాయనులు అస్మిత, రోజా భారతి, బుల్లితెర నటులు కవిత తదితరులు అతిథులుగా హాజరయ్యారు. నూతన మీడియా డైరెక్టర్ చంద్రశేఖర్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌టిపిసి తెలంగాణ చైర్మన్ కిరణ్ బేజారి మాట్లాడుతూ, "ఎఫ్‌టిపిసి ఇండియా రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా సినీ రంగం, బుల్లితెర, మీడియా రంగాల్లో ఆసక్తి ఉన్న యువతకు అనేక అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో న్యూస్ యాంకర్ ప్రతిభ, జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు సత్యం రాంపల్లి, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు భానుమతి, యాంకర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొని ఎఫ్‌టిపిసి ఇండియా కమిటీకి అభినందనలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 13 :** ఈరోజు కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలు, విద్య ,ఉద్యోగ నియమాకాలలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ,మారెపల్లి మహేష్ ,మొండెద్దుల నాగరాజు, విష్ణు దాసు వంశీధర్ రావు, గూడెపు మొగిలయ్య, గణేష్ సత్యపాల్ రాజేష్ తదితరులు ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ బీసీలకు సంపూర్ణ న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి యావత్ బిసి ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలబడాలని కోరనైనది.

# ఉద్యమ అమరుడు నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాం

## టి యుఎఫ్ ఆధ్వర్యంలో రూ.10 వేల మూడు వందల ఆర్థిక చేయూత



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జులై 13 :** రాష్ట్ర సాధన కోసం మలిదశ పోరాటాలు చేసిన నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి టి యు ఎఫ్ అండగా ఉంటుందని, ఆర్థిక చేయుతనిచ్చారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ,డాక్టర్ చెరుకు సుధాకర్ ల తో 26 రోజుల పాటు నల్లగొండ జైలు జీవితం గడిపి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గం నోముల గ్రామానికి చెందిన నాగరాజు చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. భువనగిరి జిల్లాకు చెందిన మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ సూచన మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ,(టి యు ఎఫ్ )ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, తన జిల్లా ఉద్యకారుల సహకారంతో నోముల గ్రామానికి చెందిన సహచర ఉద్యమకారుడు ఆర్ఎంపీ డాక్టర్ శ్రీధర్ తో (10,300) పది వేల మూడువందల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.రానున్న కాలంలో నాగరాజు కుటుంబానికి ఉద్యమకారులు అండగా ఉంటాం అని అన్నారు.

# ప్రజా నాయకునికి నివాళులు





**కొత్తగూడ తెలంగాణ సేన :కామ్రేడ్** యాదగిరి యుగంధర్ వారి దశదిన కర్మ కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి. పులుసం పుష్పలత శ్రీనివాస్ ఎక్స్ జడ్పీటీసీ. కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్ యాదవ్ నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సోలెం వెంకన్న మండల నాయకులు కే బిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు తదితరులు నివాళులర్పించారు.

# తెలంగాణలో కవితను తిరగనీయం తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,జులై 13: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణలో తిరగనీయమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. మొన్న మహా టీవీ, నేడు క్యూ న్యూస్ కార్యాలయాలపై దాడి జరిగిందని.. రేపు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపైనా దాడి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తమపై దాడులు చేయొచ్చు కానీ.. తమ ఆత్మాభిమానాన్ని చంపలేరన్నారు తీన్మార్ మల్లన్న. ఇది తనపై జరిగిన దాడి కాదని.. యావత్తు బీసీలపై జరిగిన దాడి అని ఈ సందర్భంగా మల్లన్న అభివర్ణించారు.తాను మాట్లాడిన భాష.. తెలంగాణ మాండలికంలోనే ఉందన్నారు తీన్మార్ మల్లన్న. తాను ఎక్కడా అగౌరవంగా మాట్లాడలేదన్నారు. 40 మంది ఒకేసారి తన కార్యాలయంపై దాడి చేశారని వివరించారు. తనకు, తన సిబ్బందికి రెగ్యులర్‌గా క్యూ న్యూస్‌కు వచ్చే వాళ్లకు గాయాలయ్యాయన్నారు. ఈ దాడిపై ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, ఉన్నతాధికారులు.. తనకు ఫోన్ చేసి వివరాలు అడిగారని చెప్పారు.

తెలంగాణ జాగృతి కార్యకర్తలు తన కార్యాలయంపై దాడి చేశారంటూ మల్లన్న మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందన్నారు. ఇలాంటి చర్యల వల్ల బీసీ ఉద్యమం ఆగిపోతుందనుకుంటే.. అది భ్రమేనని పేర్కొన్నారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందన్నారు. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు యత్నించారని ఆరోపించారు.ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు తాము చేసే ప్రయత్నం ఏ మాత్రం తగ్గదని కుండ బద్దలు కొట్టారు. మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తామన్నారు. ఈ తరహా చర్యలకు తాను భయపడనని చెప్పారు. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత తమదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహించారు.తనపై ఎథిక్స్ కమిటీ సిఫార్స్ చేయాలన్న ఎమ్మెల్సీ కవిత.. ఏ ఎథిక్స్‌తో తమ మీద దాడికి పంపారని తీన్మార్ మల్లన్న సూటిగా ప్రశ్నించారు. తనపై ఎక్కడైనా ఫిర్యాదు చేయండంటూ కవితకు సవాల్ విసిరారు. తమపై దాడి చేసి.. శాసన మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేయడం ఏమిటంటూ మల్లన్న ప్రశ్నించారు. శాసన మండలి ఛైర్మన్ దాడి చేయమని ఏమైనా చెప్పారా?. బీసీల మీద దాడి చేయమని ప్రోత్సహించారంటూ ఎమ్మెల్సీ కవితపై నిప్పులు చెరిగారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలంటున్న కవిత.. ఆమెనే తన కార్యాలయంపై దాడి చేయమని చెప్పారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కవిత వెనక్కి తగ్గడం కాదు.. రేపటి నుంచి బీసీల తడాఖా ఏమిటో చూపిస్తామంటూ బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవితకు తీన్మార్ మల్లన్న వార్నింగ్ ఇచ్చారు..

# గో మాంసం తరలిస్తున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

## ములుగు మండలం బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్





**తెలంగాణసేన :** గోవులను చంపి మాంసాన్ని తరలిస్తున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ములుగు మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం రాజీవ్ రహదారిపై ఆదివారం నాడు అక్రమంగా గో మాంసాన్ని తరలిస్తున్న అనుమానాస్పద ఆటోని వెంబడించి పట్టుకుని గౌరారం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందన్నారు. గతంలో ఆవులను, ఎద్దులను అక్రమంగా హైదరాబాద్ కు తరలించే వారు, ఇప్పుడు ఏకంగా వాటిని చంపి వాటి మాంసాన్ని రవాణా చేస్తున్నారని, ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, రహదారిపై చెక్ పోస్టు ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖ ని కోరుతున్నామన్నారు. అక్రమ రవాణా వెనుక ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రమేష్ యాదవ్. మురళి. ఆర్ఎస్ఎస్ శ్రీకాంత్. కాశమైన శీను, వెంకట్ యాదవ్. బీజేవైఎం మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్. సచిన్. సోను. బిజెపి నాయకులు. తదితరులు ఉన్నారు.

# దాడులకు యత్నించిన బిజెపి సంఘ్ పరివార్ పై చర్యలు

## బి జె వై ఎమ్ దుండగులను అరెస్టు చేయాలి

## ప్రిన్స్ చౌరస్తాలో మోకాళ్లపై నిలబడి నిరసన


## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్




భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సైన న్యూస్, జూలై 13. : ఏఐఎస్ఎఫ్ నాయకుల పై దాడికి యత్నించిన బిజెపి సంఘ్ పరివార్ దుండగులను వెంటనే అరెస్టు చేయాలి అని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో, నవ చేతన విజ్ఞాన కేంద్రం , జాతీయ శిక్షణ తరగతులలో భాగంగా పాలస్తీనా పై,ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న మారణ కాండను ఆపాలని డిమాండ్ చేస్తూ, హైదరాబాద్ నాగోల్ బండ్లగూడ రోడ్డులో నిరసన కార్యక్రమం చేపడితే ,దుష్ట బిజెపి దాని అనుబంధ సంఘాల దుండగులు అడ్డుకోవడం అప్రజాస్వామీకం అన్నారు. అక్రమంగా దుర్మార్గంగా బీజేవైఎం దుండగులు ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన తెలిపే హక్కును సంఘ్ పరివార్ అడ్డుకోవడం పై చర్యలు తీసుకోవాలని కోరారు .ప్రజాస్వామ్య యుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న బీజేవైఎం చర్యను ఖండిస్తూ దుండగుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ తో ఆదివారం పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తాలో మోకాళ్లపై నిలుచుని నిరసన కార్యక్రమం చేపట్టారు .సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ, బిజెపి దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాల కు తెరలేపాయని ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషం వేద జల్లుతూ, ఇబ్బందులకు గురి చేయడం ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలు కై నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు. ప్రజా స్వామ్యతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం బిజెపి అజెండానా అని ప్రశ్నించారు. దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకోమని ప్రతి దాడులు పాల్పడే ధైర్యం ఉందని, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని అందుకే సంయమనం పాటిస్తున్నామని అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్ ,జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, సహాయ కార్యదర్శి లోకేష్ ,నాయకులు నవీన్, కోమల్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పిండ ప్రధానం అంటే డబ్బులు పిండటమేనా ...

## – ఆత్మకు శాంతి కలగాలని వస్తే ఆర్థిక దోపిడీ తో అశాంతి




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 13 :** చనిపోయిన ఆత్మకు శాంతి కలగాలని వస్తే ,ఆర్థిక దోపిడీ తో కుటుంబీకులకు అశాంతి మిగులుతుందని ఆవేదనలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోని దక్షిణ కాశి బుగ్గ గా పేరుగాంచిన ఆలయం ,ఆలేరు మండలంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రం కొలనుపాక సమీపంలోనిది. సంవత్సరం పొడుగుతా పిండ ప్రధాన కార్యక్రమాలు ప్రధానంగా నిర్వహిస్తుంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం చనిపోయిన ఆత్మకు శాంతి చేకూరాలని , కుటుంబీకులు పక్షం రోజులలో పిండ ప్రదానం చేయడం ఆనవాయితీ ,వారి స్థాయి ఆర్థిక స్థోమతలను బట్టి రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలు, నదుల సమీపాలలో పిండ ప్రధానం కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఆ క్రమంలోనే జిల్లాలోని దక్షిణ కాశి బుగ్గ గా పిలవబడుతున్న దేవస్థానములో నిత్య కార్యక్రమాలుగా జరుగుతుంటాయి. శతాబ్దాలుగా కాశీ విశ్వేశ్వరుని దర్శించుకునే యోగ్యం లేని వారికి దక్షిణ కాశి బుగ్గ లో దర్శనం ఇతర పిండ ప్రధాన కార్యక్రమాలు జరిపించు కుంటే అంతే పుణ్యం లభిస్తుందని విశ్వాసం. ఈ క్రమంలో చనిపోయిన ఆత్మకు స్వర్గ లోక ప్రాప్తి లభిస్తుంది అని నమ్మకంతో చుట్టుప్రక్కల జిల్లాల నుంచి ఎక్కువగా వస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. దేవస్థానం సంబంధించిన వారు ఇదే అదునుగా భావించి దుఃఖాల తో వచ్చిన వారి వద్ద నుంచి డబ్బులు పిండటమే ధ్యేయంగా పూజారుల దోపిడీ చేస్తున్నారు అని పలువురు ఆక్షేపనల వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ఖర్చులతో కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు అని వచ్చే వారికి ఎక్కడా లేనివిధంగా, రూ . 3500 టికెట్ తీసుకోవాలని నిబంధన దానికి తోడు పూజలకు కావలసిన సామాగ్రి, తదితరములు మొత్తం కలిపి ఐదు వేల రూపాలయాల వరకు వసూల్ చేస్తుంటారు అని ,ఇదెక్కడి అన్యాయం అంటూ లబోదిబోమంటున్నారు. ఆ క్రమంలోనే ఇటీవల యాదగిరిగుట్ట కు చెందిన మీడియా ప్రతినిధి భువనగిరి శ్రీనివాస్ తండ్రి కి పిండ ప్రధానం చేయడానికి వస్తే, వసూలు చేస్తున్న డబ్బులు, ఆర్థిక దోపిడి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య, పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజలు సాంప్రదాయం ప్రకారం తలకు మించిన భారాలతో చావు, కర్మలకు వెచ్చించి ఇలాంటి ప్రదేశాలలో పిండ ప్రధానాలకు వస్తే ఆర్థిక దోపిడీ చేయడం పై సరి అయింది కాదని సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పేద ప్రజల అనుగుణంగా కార్యక్రమాలు జరిపించు కొనేటట్టుగా అందరికీ అందుబాటులో ఉండే టికెట్టు ధరలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# స్వర్ణ గిరి లో భక్తజనుల కోలాట నృత్యాల తో గిరి ప్రదక్షిణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 13 :** వెంకటేశ్వరుడి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం సందర్భంగా ఆదివారం స్వర్ణ గిరి దివ్య క్షేత్రములు కోలాట నృత్యాలతో భక్త జనులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణ పాల్గొన్నారు. వేకువ జామున దేవస్థాన పాదాల చెంతకు వచ్చిన భక్తులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి వెంకటేశ్వరుడి కి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శించడం జరిగింది అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుంచి తీసుకువచ్చారు. అనంతనామధేయుడైన స్వామిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను జరిపించారు. లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. జగదేక చక్రవర్తి పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. జన్మ నక్షత్రం, శ్రావణ నక్షత్రం పురస్కరించుకొని స్వామివారి రథోత్సవ సేవ ఆది మధ్యాంత రహితుడైన వేంకటేశ్వరుడిని మాడవీధులలో రథం పై శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణలతో మేళతాళ మృదంగ మంగళ వాయిద్య ధ్వనుల మధ్య రథోత్సవ సేవ కన్నుల పండుగగా నిర్వహించారు.

# బోనగిరి యాకయ్య వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని పోగుళ్ల పల్లి కి చెందిన బోనగిరి యాకయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ వారికి ఇటీవల "కార్డియో తోరసిక్ సర్జన్" రాజీవ్ రహదారి ప్రక్కన గల లక్ష్మక్క పల్లి వంటి మామిడిలో గల ఆర్.వి.యం. ( డాక్టర్ రాజబోయిన యాకయ్య ) హాస్పిటల్ లో.... సర్జన్ విజయవంతం కాగా .. వారు స్వగృహం పోగుల్లపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్ గుంటుక వెంకన్న .. గ్రామ కమిటీ నాయకులు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఎన్ సీ సంతోష్ కు సన్మానం



తెలంగాణసేన : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆదివారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జన్మదిన వేడుకలు జరుపుకున్న ఎన్ సీ సంతోష్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల వెనక గల డబుల్ బెడ్ రూమ్ లో సమస్యలు పరిష్కారం కోసం , అలాగే పోచమ్మ దేవాలయం అభివృద్ధి కోసం, త్వరలో పోచమ్మ దేవతకు ఆషాడ బోనాలు సమర్పించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు

# నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ కు ఘన సన్మానం




సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, జగ్గయ్య గారి శేఖర్ ఇటీవల నాచారం దేవస్థానం డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం గజ్వేల్ పట్టణంలోని రామాలయం ప్రాంగణంలో ఆర్యవైశ్య నాయకులు పడకంటి రవీందర్, తౌడుపునూరి బాలేష్ ఆధ్వర్యంలో జగ్గయ్య గారి శేఖర్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల,పట్టణ యువజన అధ్యక్షుడు గౌరీ శంకర్, అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్, రుక్మయ్య, జగ్గయ్యగారి శ్రీనివాస్,గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్,అశోక్,విజయ్, ఉప్పల చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు

## కూరగాయలతో వాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆలయం

## శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత




**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఆషాఢ మాసం పూజలు, ఘనంగా నిర్వహించారు, గోమాతకు పూజలు చేసి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకాంబరీ అలంకరణ, గోరింటాకు సమర్పణ, సామూహిక వాసవి పారాయణం, గీతా పారాయణం, కుంకుమార్చన, నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంప శ్రీనివాస్, సముద్రాల హరినాథ్, రావికంటి చంద్రశేఖర్, జగ్గయ్యగారి శేఖర్, ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, వాసవి మాత ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని, వాసవి మాత చూపిన బాటలో అందరూ నడవాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు అనంతరం ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ సౌజన్యంతో ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు ఈకార్యక్రమంలో పురోహితులు శంకర్ పంతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, భద్రయ్య,తోట బిక్షపతి, గోలి సంతోష్, రుక్మయ్య, ఎన్ సీ సంతోష్, గంగిశెట్టి వెంకటేశం, సూర ఆంజనేయులు, పొద్దుటూరి చంద్ర శేఖర్,రాజు,ఉమేష్, కైలాస ప్రశాంత్, ఆర్యవైశ్య నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులు, సంచార జాతులవారి కోసం 280వ అన్నదాన కార్యక్రమము



**హైదరాబాద్, తెలంగాణ సేన:** : రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్ ఫుట్ పాత్ల మీదనే జీవనం సాగిస్తున అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతుల వారికోసం 280వ అన్నదాన కార్యక్రమము నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సేవసభ్యులు పాల్గొన్నారు..

# రెజిమెంటల్ బజార్లో ఘనంగా బోనాల ఉత్సవాలు..



**కంటోన్మెంట్, తెలంగాణ సేనా న్యూస్ 13::** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని మోండా డివిజన్ రెజిమెటల్ బజార్ లోని గండి మైసమ్మ ఆలయం లో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నందికంటి రవి కుటుంబ సభ్యులు బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గోపాలపురం పోలీసులు గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 14 - 07 - 2025

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 13 :** ఈరోజు కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలు, విద్య ,ఉద్యోగ నియమాకాలలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ,మారెపల్లి మహేష్ ,మొండెద్దుల నాగరాజు, విష్ణు దాసు వంశీధర్ రావు, గూడెపు మొగిలయ్య, గణేష్ సత్యపాల్ రాజేష్ తదితరులు ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ బీసీలకు సంపూర్ణ న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి యావత్ బిసి ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలబడాలని కోరనైనది.

## 24వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెరుమాండ్ల రవి తండ్రి మృతి

### మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట మున్సిపాలిటీ 24 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల రవి తండ్రి పెరుమాండ్ల రాములు నిన్న మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్,ఆర్ఎస్ఎస్ % జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు మండల శ్రీనివాస్, బండీ ప్రవీణ్, నాగిశెట్టి ప్రసాద్ చుక్క అనిల్, మంద ప్రసాద్, రాయరాకుల సారంగం, అప్పల సుదర్శన్, మద్దెల సాంబయ్య గార్లు....

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం



**తెలంగాణసేన :** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గా నియామకమైన పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆత్మీయ సమావేశం వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పల్లె శ్రీనివాస్ గౌడ్ దంపతులను శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ రాజకీయంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్న పల్లె శ్రీనివాస్ గౌడ్ పదవికి వన్నె తెచ్చే విధంగా ముందుకు సాగాలని , భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని అన్నారు

## పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన మిర్చిబండి సతీష్



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహాయార్థం విరాళం అందజేసిన పల్లవి ఫుడ్ కోర్ట్ అధినేత మిర్చిబండి సతీష్ నాగరాణి దంపతులు వారి కుమారులు రాజా, కళ్యాణ్ ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు గుంటుకు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీ పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గజ్వేల్ లో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన మిర్చిబండి సతీష్ కుటుంబ సభ్యులకు అమ్మవారి కరుణ కటాక్షాలు ఉంటాయని ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసేవారు ముందుకు రావాలని,గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలు విరాళం ఇచ్చే వారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా మొండామార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో అమ్మవారి పూజలు



**సికింద్రాబాద్ జులై 13, (తెలంగాణ సేన) :** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరను పురస్కరించుకొని మొండామార్కెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కొంతం దీపిక ప్రత్యేకంగా అమ్మవారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టిపిసి తెలంగాణ మీడియా చైర్మన్ మరియు, మీడియా డైరెక్టర్ మున్నూరు చందు, సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు , తో పాటు వివిధ రాజకీయ నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులంతా హర్షాతిరేకాలతో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ దీపిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా ప్రసాదంగా భోజనాన్ని స్వీకరించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు పలువురు నాయకులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.


## ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదు

### క్యూ న్యూస్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

### లా అండ్ ఆర్డర్ ను చేతులు తీసుకొని రౌడీయిజం చేస్తే సహించం

### పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 13. :** క్యూ న్యూస్ కార్యాలయం పై దాడి చేసి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించడం సరి అయింది కాదని , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ ఖండించారు. ఆదివారం క్యూ న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ఇక ముందు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ప్రజాస్వామిక దేశంలో సరైన పద్ధతి కాదు అని ,ఏమైనా తప్పులు మాట్లాడి ఉంటే పోలీస్ స్టేషన్ లు ఉన్నాయి అని ,న్యాయస్థానాలు, జ్యుడీషియల్ వ్యవస్థ ఉంది అన్నారు. నిజంగా తీన్మార్ మల్లన్న తప్పుగా మాట్లాడితే పోలీసులకు ఫిర్యాదు చేయవలసి ఉండేది అని, చట్ట పరంగా అతనిపై చర్యలు తీసుకునే వారిని వివరించారు. రౌడీయిజం, దౌర్జన్యంగా తిరగ బడతాం, దాడులు చేస్తాం అంటే తెలంగాణ ప్రజలకి ఏం సమాధానం ఇవ్వగలుగు తున్నారు అని ప్రశ్నించారు .ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యక్తి భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అని, జీవించే హక్కును ఆర్టికల్ 19 ,21కి వయోలేషన్ మానవ హక్కులను ఉల్లంఘించడ మేనని అందరూ ఇలా కొట్టుకుంటూ పోతే ,రాష్ట్రంలో ఎవరు మిగలరు అని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి దాడి చేసిన ప్రతి ఒక్కరిపై దాడి చేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించుకోవాల్సిన అవసరం అందరి పైన ఉంది అని తెలిపారు.

## బీసీలను మభ్యపెట్టడానికి రిజర్వేషన్ల పేరు తో నాటకం చేస్తున్న. రేవంత్ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** అందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకానికి తెరతీసిందని అందోల్ మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్ ఆరోపించారు. రిజర్వేషన్ లు అమలుచేయడంలో చిత్తశుద్ధి ఉంటే అధికార లోకి వచ్చి ఇరవై నెలలు ఎందుకు ఆగారని ఆయన ప్రశ్నించారు. ఆర్డినేన్స్ తేవడం అనేది పక్క రాజకీయ ఎత్తుగడ గా క్రాంతి కిరణ్ అభివర్ణించారు. అందోల్ లో ఈరోజు నియోజకవర్గ బి సి నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ లో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించాకా మళ్ళీ ఆర్డినేన్స్ తేవడం న్యాయాపరంగా ఎట్లా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ తీర్మానము కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగా గవర్నర్ కు ఆర్డినేన్స్ జారీ చేసే అధికారం ఉండదనే విషయం తెలిసి కూడా బి సి ప్రజలను మభ్య పెట్టడానికి ఆర్డినేన్స్ విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని అన్నారు. ఇదంతా స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్ అని ఆయన అన్నారు. కామరెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న బడ్జెట్ లో బి సి లకు బడ్జెట్ లో ఇరవై వేల కోట్లు, కాంటాక్ట్ లలో యాభై శాతం రిజర్వేషన్, పది లక్షల వడ్డీ లేని రుణాలు లాంటి అనేక హామీలను అమలుచేయకుండా తప్పించుకోడానికి ఈ కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసంచేసి ఇప్పుడు మళ్ళీ ఎన్నికల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ డ్రామా ఆడుతుందని ఆయన ఆరోపించారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే గత 20 నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒత్తిడి చేయడంలేదు, ఎందుకు ఒప్పించలేకపోతున్నారు అని ఆయన ప్రశ్నించారు. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద బిల్లు పెండింగ్ లో ఉంటే దానికి సంబంధించిన ఆర్డినెన్స్ తేవడానికి వీలు లేదు అని భారత రాజ్యాంగంలో ఉంటే ఆర్డినేన్స్ ఎలా సాధ్యం అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ పార్టీ సీనియర్ నాయకులు లింగా గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, పైతరా సాయికుమార్, ఆందోల్ మాజీ ఎంపీపీ రామ గౌడ్ , శశికుమార్, టేక్మల్ మండల అధ్యక్షులు బత్తుల వీరప్ప అల్లాదుర్గం అధ్యక్షులు నర్సంహులు, రైకోడ్ వట్పల్లి మండల నాయకులు వీరారెడ్డి, వినోద్ గౌడ్, చౌటకూర్ మండల అధ్యక్షుడు శివకుమార్ తో పాటు బి సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల పదవులను బీసీలు చేపట్టాలి

### – అందుకు మీరంతా వారికి మద్దతివ్వండి

### – రాజకీయాలను బీసీలు పూర్తిస్థాయి వృత్తిగా చేపట్టండి

### దక్షిణ మధ్య రైల్వే ఓబీసీ ఉద్యోగుల సదస్సులో మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు




**కంటోన్మెంట్, తెలంగాణ సేనా న్యూస్ 13 :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సర్పంచులుగా, ఎంపీపీలుగా, జడ్పీ ఛైర్మన్లుగా మంచిపదవులు చేపట్టేలా చూడాలని రైల్వే ఉద్యోగులకు మాజీ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె.పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఉద్యోగుంటే ఉన్నత విద్యావంతులని, థింక్ ట్యాంక్ లాంటివాళ్లు కాబట్టి వీరంతా బీసీలకు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. కాన్షీరాం బాటలో నడుస్తూ వాళ్లతో నామినేషన్లు వేయించాలని కోరారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఆడిటోరియంలో ఆదివారం జరిగిన దక్షిణ మధ్య రైల్వే ఓబీసీ ఉద్యోగుల ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న మొత్తం జనాభాలో సగం మంది బీసీలే ఉన్నారు. ఆ లెక్కన అక్కడి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలు ఉండాలి. గుంటూరు పార్లమెంటు పరిధిలోనూ అంతే. కానీ ఎంతమంది ఉన్నారో మనం కళ్లెదుటే చూస్తున్నాం. తెలంగాణలోనూ అదే పరిస్థితి కనపడుతోంది. 17 పార్లమెంటు నియోజకవర్గాలకు గాను ఒక్కోదానికి ముగ్గురి చొప్పున చూసుకుంటే కనీసం 51 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉండాలి. కానీ ఉన్నది మాత్రం 19 మందే. తెలంగాణలోను, ఆంధ్రప్రదేశ్‌లో కూడా భూములన్నీ కమ్మ, రెడ్డి వాళ్ల దగ్గర ఉన్నాయి. వాళ్లు మనతో వ్యవసాయం చేయిస్తున్నారు. అంటే మనం వాళ్ల పొలాల్లో కూలీలుగా మిగిలిపోతున్నాం. రాజకీయాల్లో కూడా అలాగే ఉంది. రాజకీయ వ్యవసాయంలో మాత్రం మనం కూలీలుగా మిగలకూడదు. మనం రాజకీయ వ్యవసాయం కూడా చేయాలి. ఇక్కడ ఈ సమావేశానికి ఇంతమంది ఓబీసీ నాయకులు రావడం చాలా సంతోషంగా ఉంది. మీరు ఒక్కొక్కరు మీ ప్రాంతాల్లో నాయకులుగా ఎదగాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జరుగుతున్న అన్యాయం తెలుసుకుని, దాన్ని అందరికీ చెప్పడానికే నేను రాజకీయాల్లోకి వచ్చి బీఎస్పీలో చేరాను. వాళ్లను కలవకూడదని అంటే నాకు చాలా కష్టంగా ఉంటుంది. అందుకే నేను ఆ పార్టీ నుంచి బయటకొచ్చి, కర్ణాటక బీఎస్పీవారితో కలిసి ఆలిండియా బీఎస్పీ అనే కొత్త పార్టీ పెట్టాను. ఒక పార్టీ వేదికగా మాత్రమే మనం ఇక్కడ మాట్లాడగలం. రాజకీయం అనే వృత్తిని మనం చేపట్టాలి. వృత్తిలో రాజకీయాలు, శాఖలు, సంఘాల్లో రాజకీయాలు కాదు. రాజకీయం అనే పూర్తిస్థాయి వృత్తి చేపట్టాలి. మనం చాలా వృత్తులు చేశాం. కల్లుగీశాం, చెప్పులు కుట్టాం, ఆవులు, గేదెలు కాశాం, పొలం పనులు చేశాం. ఇక అవన్నీ చాలు. రాజకీయాలను ప్రధాన వృత్తిగా తీసుకుందాం" అని పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి బీవీఎన్ సత్యన్నారాయణ, మీనాక్షి, సంధ్యారాణి, పలువురు రైల్వే ఉద్యోగులు, అధికారులు, ఉద్యోగసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం రోజున కూడా అగని ఇసుక మాఫియా

### ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూపన్ల పేరుతో ఇచ్చల విడిగా ఇసుక డ్రంపులు

### భూగర్భ జలాలు అడుగంటిన పరిస్థితి

### ఇచ్చలవిడిగా ఇసుక రవాణా వల్ల రైతులకు శాపంగా మారుతుంది



రెవిన్యూ శాఖ అధికారులకు ఒకసారి ఫోన్ చెసి ఇసుక మాఫియా నడుస్తుందని చేప్పతే పలుమార్లు మళ్ళీ ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయని పరిస్థితి దీని అర్థం అంతా వారికి తెలిసే నడుస్తుందా? డోర్నకల్ ఎమ్మెల్యే మాట కూడా లెక్కచేయని రెవెన్యూశాఖ అధికారులు మహబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం తెలంగాణ సేన జూలై 13 : ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక పోయారు కానీ కూపన్ల పేరిట మహబూబాబాద్ జిల్లా కేంద్రంకు ప్రవేటు గా వేల రూపాయలకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రెవెన్యూ చిన్న గూడూరు మండల అధికారులు స్పందించడం లేదని ఫోన్ చేసి ఇసుక మాఫియా జరుగుతుంది అని చేప్పతె రెండోసారి ఫోన్ కూడా లిఫ్ట్ చేయని అదికారులు ఇది మండల అదికారులు పని తీరు ఆదివారం రోజున ఇసుక టోకెన్లకు పర్మిషన్ లేదు అయినా వందల ఇసుక ట్రాక్టర్లు చిన్న గూడూరు ఆకేరు వాగు నుంచి నడుస్తూ ఉంటే కనీసం ఇటువైపు చూడని మండల అధికారులు మైనర్ డ్రైవర్ లతో అధిక వేగంతో విచ్చలవిడిగా ప్రకృతి వినాశనానికి గురవుతున్న కనీసం పట్టింపులేదని మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసలే వర్షాకాలం వర్షాలు లేక రైతులు నారు పోసుకొని వర్షాల, కోసం, ఎదురుచూస్తున్న, తరుణంలో, ఆకేరువాగులో నీళ్లు నిలువలేక ఇసుక ఉండాల్సిన స్థాయిలో ఉండకుండా భూగర్భ జలాలు అడుగంటిన పరిస్థితి లో ఇచ్చలవిడిగా ఇసుక రవాణా వల్ల రైతులు పంటలు ఎలా పట్టించుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకం:!

### తీన్మార్ మల్లన్న బీసీ పార్టీ ఆవిర్భావ ఆలోచన – ప్రధాన పార్టీలపై విసరుతున్న సవాళ్లు

### వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863






**నిర్మల్:జూలై 13:తెలంగాణ సేన న్యూస్. :** తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం గత దశాబ్ద కాలంలో అనేక ఊహించని మలుపులు తిరిగింది. ఒకప్పుడు అప్రతిహత శక్తిగా వెలుగొందిన బీఆర్ఎస్ పార్టీ అధికార పీఠం నుంచి దిగిపోవడం, అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడం, ఆ వెంటనే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలు తారుమారు కావడం వంటి పరిణామాలు రాష్ట్రంలో ఒక రకమైన రాజకీయ అస్థిరతను, కొత్త మార్పుల అవసరాన్ని సూచిస్తున్నాయి. సరిగ్గా ఇదే తరుణంలో, ప్రముఖ జర్నలిస్ట్, నిస్వార్థ రాజకీయ విశ్లేషకుడు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీని స్థాపించే ఆలోచనలో ఉన్నారనే వార్త రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఒక సునామీని సృష్టిస్తోంది. ఈ పరిణామం ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షంగా మారిన బీఆర్ఎస్, మరియు తమ ఉనికిని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తున్న బీజేపీ వంటి ప్రధాన పార్టీలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ప్రస్తుతం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు (బీసీలు – సుమారు 52–55%) ఇప్పటికీ తగిన రాజకీయ ప్రాతినిధ్యం, కీలకమైన అధికార పదవుల్లో సమర్థనీయమైన వాటా లభించడం లేదనే అసంతృప్తి చాలా కాలంగా బలంగా ఉంది. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినా, ఈ వర్గాల ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేరలేదనే భావన వారిలో దృఢంగా నాటుకుపోయింది. ఈ లోతైన అసంతృప్తిని ఆలంబనగా చేసుకుని, మల్లన్న బీసీల కోసం ఒక ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలోనూ బీసీల ఐక్యత, వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక పోరాటాలు జరిగాయి. అయితే, అవి ఒక సమగ్రమైన, శక్తివంతమైన రాజకీయ శక్తిగా రూపాంతరం చెందలేకపోయాయి. ఇప్పుడు తీన్మార్ మల్లన్న వంటి ప్రజాదరణ కలిగిన వ్యక్తి ఈ బాధ్యతను భుజానికెత్తుకుంటే, అది బీసీల రాజకీయ భవిష్యత్తుకు ఒక కొత్త దిశను ఇవ్వగలదని భావిస్తున్నారు.

**ప్రధాన పార్టీలపై సంభావ్య ప్రభావం:**

తీన్మార్ మల్లన్న బీసీ పార్టీ ఏర్పాటు అనేది తెలంగాణలోని ప్రస్తుత అధికార, ప్రతిపక్ష పార్టీల రాజకీయ లెక్కలను పూర్తిగా మార్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీపై ప్రభావం: ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి బీసీల మద్దతు అత్యంత కీలకం. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు, ముఖ్యంగా మహాలక్ష్మి వంటివి బీసీ వర్గాలను ఆకర్షించడంలో విజయం సాధించాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు కేటాయించిన మంత్రి పదవులు, కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులు, మరియు సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న జాప్యం వంటి అంశాలపై బీసీ వర్గాల్లో కొంత అసంతృప్తి నెలకొంది. ఈ అసంతృప్తిని తీన్మార్ మల్లన్న తన పార్టీకి అనుకూలంగా మలుచుకోగలిగితే, అది కాంగ్రెస్ పార్టీ యొక్క సాంప్రదాయ బీసీ ఓటు బ్యాంకును గణనీయంగా చీల్చే ప్రమాదం ఉంది. బీసీల నుంచి ఒక బలమైన ప్రత్యామ్నాయ స్వరం వినిపిస్తే, అది కాంగ్రెస్ బలాన్ని తీవ్రంగా దెబ్బతీయగలదు.

బీఆర్ఎస్ పార్టీపై ప్రభావం: పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ, బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్, తిరిగి అధికారం కోసం బీసీల మద్దతును పునరుద్ధరించుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. తీన్మార్ మల్లన్న పార్టీ రంగ ప్రవేశం చేస్తే, అది బీఆర్ఎస్ ఆశలపై నీళ్లు చల్లగలదు. బీసీ ఓట్లు చీలిపోతే, అది బీఆర్ఎస్ పార్టీ పునరుద్ధరణ ప్రయత్నాలకు పెద్ద ఆటంకంగా మారవచ్చు, ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంట్ ఉప ఎన్నికలలో ఇది స్పష్టంగా కనిపించవచ్చు. బీజేపీపై ప్రభావం: తెలంగాణలో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి బీసీల మద్దతు కొంతవరకు ఉంది, దీనిని తెలంగాణలో కూడా విస్తరించాలని చూస్తోంది. తీన్మార్ మల్లన్న పార్టీ రంగ ప్రవేశం చేస్తే, అది బీజేపీ బీసీలను తమవైపు తిప్పుకోవడానికి చేసే ప్రయత్నాలకు ఒక పెద్ద సవాలుగా మారవచ్చు. మల్లన్న పార్టీ బలంగా మారితే, బీజేపీ లక్ష్యాలను చేరుకోవడం కష్టతరం అవుతుంది, బీసీ ఓట్లను కోల్పోయే ప్రమాదం ఉంది.

**ఉత్తర తెలంగాణలో తీన్మార్ మల్లన్న ప్రభావం – ఒక ప్రత్యేక అధ్యయనం:**

తీన్మార్ మల్లన్నకు ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గణనీయమైన ఫాలోయింగ్ ఉంది. నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ వంటి జిల్లాల్లో ఆయన తన మీడియా ఛానెల్ ద్వారా, సోషల్ మీడియా వేదికల ద్వారా సామాన్య ప్రజలకు, యువతకు విశేషంగా చేరువయ్యారు. నిరుద్యోగ సమస్యలు, స్థానిక సమస్యలు, ప్రభుత్వ వ్యతిరేక వైఖరి వంటి అంశాలపై ఆయన మాట్లాడే నిక్కచ్చి తీరు యువతను, సాధారణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఉత్తర తెలంగాణలో బీసీ జనాభా అధికంగా ఉండటం, తీన్మార్ మల్లన్న స్వయంగా ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం వల్ల, అక్కడ ఆయన ప్రభావం అత్యధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో ఆయన పార్టీ బీసీ ఓట్లను ఏకీకృతం చేయగలిగితే, అది ప్రధాన పార్టీల స్థానిక నాయకులకు తీవ్ర నష్టం కలిగించవచ్చు,

**సవాళ్లు, బీసీ పార్టీల భవిష్యత్తు:**

ఒక బీసీ పార్టీగా తీన్మార్ మల్లన్నకు ముందు అనేక సవాళ్లు ఎదురవుతాయి. తెలంగాణలో బీసీలలోనే ఉన్న 112కు పైగా ఉపకులాల మధ్య ఐక్యతను సాధించడం, వారి విభిన్న ప్రయోజనాలను సమన్వయం చేయడం ఒక పెద్ద సవాలు. అలాగే, పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి భారీ ఆర్థిక వనరులను సమీకరించడం, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలమైన సంస్థాగత నిర్మాణాన్ని నిర్మించడం, మరియు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం వంటివి కీలకమైన అంశాలు. కేవలం కులం ఆధారంగా మాత్రమే కాకుండా, సుపరిపాలన, పారదర్శకత్వం, అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, ఉద్యోగ కల్పన వంటి విస్తృత అజెండాతో ముందుకు వస్తేనే ఆయన పార్టీ ప్రజల ఆదరణ పొందగలదు. అంతేకాకుండా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కూడా కలుపుకుపోతేనే బహుజన ఐక్యత సాధ్యమై, అది బలమైన రాజకీయ శక్తిగా అవతరించగలదు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332